# మట్టి,ఇసుక అక్రమ తరలింపు పై చర్యలేవి ?

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 26 , ( ప్రభాతవార్త ) :**

పి.గన్నవరం మండలంలోని పలు గ్రామాల్లో మట్టి,ఇసుకను అక్రమంగా తరలించుకుపోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో మైనింగ్ మాఫియా చెలరేగిపోతోంది. పి.గన్నవరం మండలం ఊడిమూడి,యర్రంశెట్టివారి పాలెం,లంకల గన్నవరం సరిహద్దులను ఆనుకుని ఉన్న కందాలపాలెం గ్రామాలలో సాగిస్తున్న ఇసుక,మట్టి అక్రమ మైనింగ్ దోపిడీలపై కందాలపాలెం చెందిన పుచ్చకాయల సత్యనారాయణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రూపంలో ఫిర్యాదు చేశారు. సత్యనారాయణ ఫిర్యాదును సుమోటోగా స్వీకరించిన హైకోర్టు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ కలెక్టర్ కు 15 రోజుల్లో నివేదిక అందజేయాలని నోటీసులు జారీ చేసింది. హైకోర్టు నోటీసులు జారీ చేసి 15 రోజుల గడిచిపోయినా అక్రమ ఇసుక,మట్టి తరలింపులు ఆగలేదని, పి.గన్నవరం తహసీల్దార్, ఎస్ఐలు స్పందించడం లేదంటూ అక్రమ మైనింగ్ లారీలను పుచ్చకాయల సత్యనారాయణ మంగళవారం నిలిపివేసి, అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే అంబాజీపేట మండలం మాచవరంలో ప్రధాని రహదారి ప్రక్కనే పి. గన్నవరం మండలం ముంగండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడికి కొబ్బరి పీచు పరిశ్రమ వద్ద గుట్టల గుట్టలుగా ఇసుకను భారీగా నిల్వ చేశారు. గత వైసిపి ప్రభుత్వం లో ఇసుకను అక్రమంగా తరలించేస్తున్నారని, గోదావరి నదీ పాయను గుల్ల చేస్తున్నారని అప్పటి ప్రభుత్వానికి



హైకోర్టు ఆదేశించినా పట్టించుకోని అధికారులు

వ్యతిరేకంగా రోడ్డెక్కిన కూటమి శ్రేణులు నేడు జరుగుతున్న అక్రమ మైనింగ్ పై కనీసం స్పందించకపోవడం గమనార్హం.

ప్రభుత్వం మారితే కొత్త మాఫియా పుట్టుకొస్తుంది. ఏది ఏమైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక, మట్టిని అక్రమంగా తరలించుకుపోతున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




తూర్పుగోదావరి, కాకినాడ

డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 27 - జూన్ - 2025




# వాడపల్లి దేవస్థానంలో జరిగే అభివృద్ధి పనులు పరిశీలించిన ఆర్‌జెసి వేండ్ర త్రినాథరావు

**ఆత్రేయపురం, జూన్ 26 , ( ప్రభాతవార్త ) :**

ఏడు వారాల వెంకన్న గా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఆర్ జే సి.. వేండ్ర త్రినాథరావు గురువారం దర్శించుకున్నారు. వారికి ఆలయ డిప్యూటీ కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రధరరావు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివార్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు, వేద పండితులు, వేద ఆశీర్వచనం అందించగా ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు స్వామివారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేశారు. స్టాండర్డ్ ఆఫరేషన్ ప్రొసెజర్ నిర్ణయం మేరకు దేవాలయం లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు గురించి పరిశీలనార్థం రాజమహేంద్రవరం ఆర్ జే సి. వేండ్ర త్రినాథరావు గురువారం పరిశీలించి. ఆలయం లో ఇప్పటి వరకు చేపట్టిన చేపట్టాబోతున్న పలు అభివృద్ధి పనులు



గురించి డీసీ, నల్లం సూర్య చక్రధరరావు వివరించారు. ఈ సందర్భంగా పలు పనులు పరిశీలన చేస్తున్న సమయంలో వికలాంగులకు ఏ సౌకర్యాలు కల్పించారని ఆలయ స్థపతి, సిద్ధాంతులను సంప్రదించి దివ్యాంగులకు వృద్ధులకు ర్యాంప్ విశాలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే భక్తులకు మంచి నీటి చంటి పిల్లలకు పాలు బిస్కెట్లు సౌకర్యాలు లోటు రానివ్వకుండా రద్దీ కూడలిలో ఏర్పాటు చేయాలన్నారు. తూర్పు రాజగోపురం ఎదురుగా 50రూపాయలు క్యూ లైన్ లలో ఎండకి వర్షానికి తడిసి నీరు నిలవ ఉండకుండా అలాగే భక్తులకు ఇబ్బంది కలగనీయకుండా తాత్కాలిక షెడ్లు ఎప్పటి కప్పుడు పరిశీలించలన్నారు. పి ఆర్ ఓ, ఆఫీస్ దగ్గర వున్న షాపింగ్ సముదాయం అంతా భక్తులకు కనిపించేలా నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా అయన మా ట్లాడుతూ అన్నవరం, దేవస్థానం,సింహాచలం వాడపల్లి ఆలయాలకు ప్రత్యేక అధికారిగా దేవాదాయ ధర్మదాయ శాఖ ప్రత్యేక అధికారిగా నియమించారని ఈ మూడు దేవస్థానాలలో శానిటేషన్,క్యూలైన్ లు, భక్తులకు సౌకర్యాలు నిమిత్తం. నియమించారు. ఆలయాల్లో భక్తులకు వృద్ధులకు దివ్యాంగులకు ఇబ్బందులు తలెత్తకుండా దర్శనాలు సేవలు అందించాలని ఆర్ జె సి కోరారు.

# కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న 'హుండీ ఆదాయం రూ.1 కోటి 45 లక్షలు

**ఆత్రేయపురం, జూన్ 26 , ( ప్రభాతవార్త ) :**

కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామివారి హుండీ ఆదాయం 28రోజులకు రూ 1,45,16,599/ -లు సమకూరినట్లు దేవస్థానం డిప్యూటీ కమీషనర్, కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు.దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారి అసిస్టెంట్ కమీషనర్,అమలాపురం, %ఇ్ఇ్%చా కామేశ్వరరావు, శ్రీ ఉమా కొప్పేశ్వర దేవస్థానం పలివెల, బి, కిరణ్ గ్రూప్ దేవాలయాల ఈఓ, గోపాలపురం వారి పర్యవేక్షణ లో గురువారం హుండీ ల లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ 28రోజులకు గాను శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ప్రధాన హుండీ లు, అలాగే శ్రీ విశ్వేశ్వరస్వామి వారి ప్రధాన హుండీల నుండి రూ, 1,22,85,766/-లు, అన్న ప్రసాద హుండీలనుండి రూ 22,30,833/-లు వెరసి 1కోటి 45లక్షల 16వేల 599/-లు వచ్చినట్లు తెలిపారు.



అలాగే బంగారం 27గ్రాములు,890గ్రాముల వెండి పలు దేశ విదేశాల కరెన్సీ వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ కుమార్, వై. శ్రీనివాస్, నారాయణ, జూనియర్ అసిస్టెంట్ వరప్రసాద్, సందిశ్వరుదు అర్చకులు, వేదంపండితులు, గ్రామస్తులు, పోలీసులు,బ్యాంక్ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వాడపల్లి ఆలయంలో అన్నవరం దేవస్థానం ఈఓ వీర్ల సుబ్బారావు దంపతులు పూజలు



**ఆత్రేయపురం, జూన్ 26 , ( ప్రభాతవార్త ) :**

ప్రముఖ పుణ్యక్షేత్రం గా విరాజిల్లుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణధికారి వీర్ల సుబ్బారావు సతీ సమేతంగా విచ్చేసి శ్రీ స్వామి వారిని గురువారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు, డిప్యూటీ కమీషనర్, ఈఓ నల్లం సూర్య చక్రధరరావు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించిగా ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు స్వామివారి చిత్రపటం ప్రసాదాలు అందజేశారు.

# బీజేపీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

**మామిడికుదురు, జూన్ 26 , ( ప్రభాతవార్త ) :**

రాష్ట్ర బిజెపి ఆదేశాల మేరకు జిల్లా నాయకుల సూచనలతో మామిడికుదురు మండలం లూటుకుర్రు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు బైరిశెట్టి దుర్గా రామకృష్ణ ఆధ్వర్యంలో కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సారద్యంలో 11 సంవత్సరాల సుపరిపాలన అందిస్తున్న సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా తల్లి పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం ముఖ్య అతిధిగా విచ్చేశారు .ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత తీసు కోవాలని , మోడీ పాలన, సంక్షేమం, అభివృద్ధి



గురించి ప్రజలకు తెలియచెయ్యాలన్నారు.

ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు లూటుకుర్రు ఎంపిటీసీ నామన వెంకటేశ్వరరావు,బిజెపి పూర్వ మండల అధ్యక్షుడు మెండా ఆదినారాయణ, కంకిపాటి సుబ్బారావు, గాడి సత్తిబాబు, కోటిపల్లి సాయిబాబు, సుంకర నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# అమ్మో! పెద్ద అరటి..అశ్చర్యపరుస్తున్న ఆరడుగుల పచ్చగెల



**అంబాజీపేట, జూన్ 26 , ( ప్రభాతవార్త ) :**

సేంద్రియ ఎరువుల వినియోగంతో పెరటిలో పెరిగిన ఆరడుగుల పచ్చ అరటిగెల అందరినీ ఆశ్చర్యపరుస్తుంది.అంబాజీట కొర్లపాటివారిపాలెంకు చెందిన కొర్లపాటి వెంకటేశ్వరరావు తన పెరట్లో పచ్చ అరటి మొక్కను పది నెలల క్రితం నాటారు. టిష్యూ కల్చర్ లో భాగంగా గింజ నాటడం ద్వారా వచ్చిన మొలకను స్థానిక పండ్ల వ్యాపారి గంగ్రోతు సూరిబాబు ఇచ్చారని వెంకటేశ్వరరావు తెలిపారు. ఆ మొక్కను పెరట్లో నాటి పూర్తిగా సేంద్రియ ఎరువులు వాడడంతో సుమారు పది అడుగులు ఎత్తు ఎదిగిన అరటి చెట్టు బలమైన గెలను వేసిందన్నారు.చెట్టుకు భారం కాకుండా రెండు వెదురు గడలను ఇరువైపులా వేసి బలంగా కట్టి చెట్టును నిలబెట్టామని తెలిపారు.13 అత్తాల ద్వారా సుమారు 300 కాయలతో బలమైన గెల వేసిందన్నారు.అరటి గెలను పలువురు ఆసక్తిగా తిలకించారు.స్థానిక రైతు సూదాబత్తుల బుజ్జి తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో 23 శాతం పచ్చదనం : ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 26 , ( ప్రభాతవార్త ) :**

రాష్ట్రంలో 23 శాతం భూ భాగం పచ్చదనంతో ఉండేలా అడుగులు వేయడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. దివాన్ చెరువు అటవీ శిక్షణ కేంద్రలో రూ.18 కోట్లతో ఏర్పాటు చేసిన అటవీ అకాడమీ శిక్షణ కేంద్రం శాశ్వత భవనానికి ఉపముఖ్యమంత్రి గురువారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పవణ్ కళ్యాణ్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం పచ్చదనాన్ని అందుబాటులో ఉండడానికి ప్రభుత్వ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రములో పచ్చద నాన్ని 23 శాతం వరకు పెంచాలనే ఉద్దేశం తో క్యాబినెట్‌లో ప్రత్యేకంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందని దీని కోసం 50 శాతం మేరకు కార్యాచరణ ఏర్పాట్లు జరిగిందన్నారు. దీనిలో మంత్రి కందుల దుర్గేష్ , ఎమ్మెల్యేలు బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ



చౌదరి, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పీ డి నరసింహా కిషోర్, అటవీ శాఖ ఉన్నతాధికారులు , విసి & ఎండి, ఎపిఎఫ్‌డిసి డాక్టర్ ఆర్ పి ఖజురియా , ఎపిసిసిఎఫ్ డాక్టర్ రాహుల్ పాండే, ఎపిసిసిఎఫ్ చైర్మన్, బిఓసి, ఎ. పి. స్టేట్ ఫారెస్ట్ అకాడమీ డాక్టర్ శాంతి ప్రియా పాండే, ఎపి స్టేట్ ఫారెస్ట్ అకాడమీ డాక్టర్ బి. విజయ్ కుమార్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెన్ట్, రాజమండ్రి సర్కిల్ బి.ఎన్.ఎన్.మూర్తి, ఆర్ ఎం టి. జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను మాదక ద్రవ్యాల రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి


**- కలెక్టర్ సగిలి సన్మోహన్**




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 26 , ( ప్రభాతవార్త ) :**

కాకినాడ జిల్లాను మాదక ద్రవ్యాల రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ ధృడ సంకల్పం చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ప్రజలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినం పురస్కరించి గురువారం సాయంత్రం జిల్లా కేంద్రంలో యువతను, సమాజాన్ని నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ నిర్మూలనపై జన చైతన్య కార్యక్రమాలను వివిధ ప్రభుత్వ శాఖలు, విద్యార్థులు, పుర ప్రజల భాగ స్వామ్యంతో నిర్వహించారు. ఇందులో భాగంగా తొలుత స్థానిక జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయం నుండి భానుగుడి కూడలి వరకూ మాదక ద్రవ్యాలను వ్యతిరేకిస్తూ నినాదాలు, ప్లకార్డులతో నిర్వహించిన భారీ ర్యాలికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం భానుగుడి కూడలిలో నిర్వహించి, విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, ఉద్యోగులతో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు, సమాజానికి పెను ముప్పుగా పరిణమిస్తున్న మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయాలు, రవాణాను సమూలంగా అరికట్టవలసిన భాద్యత అందరిపై ఉందన్నారు. డ్రగ్స్ సేవన, విక్రయాలకు సంబంధించిన నేరాలను ఉక్కుపాదంతో అణచివేస్తామని, విద్యార్థులెవరైనా తెలిసోతెలియకో వీటికి పాల్పడితే వారి పాఠశాల లేదా కళాశాలలో అందరి ముందు పేరెడ్ చేయిస్తామన్నారు. తమను, తమ కుటుంబాలను ఛిద్రం చేసే డ్రగ్స్ వినియోగం ఆత్మహత్యా సదృశం మని యువత గ్రహించి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. తమ సంస్థ పరువు పోతుందని కళాశాలు డ్రగ్స్ నేరాలను దాచిపెడితే వాటిని మూయించి వేస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులెవరికైనా డ్రగ్స్ వినియోగం, విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే 1972 లేదా 14405 టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్లకు గాని, 9494933233 వాట్సాప్ నెంబరుకు గాని, వెంటనే తెలియచేయాలని, అటువంటి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అంతేకాక సమాచార టిప్ లు, క్లూలు తెలియజేసిన ఒకరికి జూలై నెల నుండి నెలలో ఒకసారి 50 వేల రూపాయల బహుమతి, ప్రశంసాపత్రం అందజేస్తామని కలెక్టర్ ప్రకటించారు. జిల్లాలో పోలీస్, ఎక్సైజ్, ఈగిల్ విభాగాలు గత సంవత్సర కాలంలో చేసిన ప్రశంసనీయమైన కృషి కారణంగా మాదక ద్రవ్య సంబంధింత నేరాలను సమర్ధవంతంగా నియంత్రించగలిగామన్నారు.

# పండంటి బిడ్డతో వస్తాదనుకుంటే శవమై వచ్చింది



**గోపాలపురం, జూన్ 26 , ( ప్రభాతవార్త ) :**

పండంటి బిడ్డకు జన్మనిచ్చి ఆ బిడ్డతో తిరిగి ఇంటికి వస్తాదనుకున్న ఆ నిండు చూలాలు శవమై ఇంటికి రావడంతో ఆ కుటుంబం అంతులేని సోకసంద్రంలో మునిగిపోయింది. గోపాలపురం మండలం, వేళ్లచింతలగూడెంకు చెందిన వారా లక్ష్మీ(25) అనే గర్భిణీ పురుడు కోసం గోపాలపురం ప్రభుత్వాసుపత్రిలో చేరింది. అయితే మెరుగైన వైద్య సదుపాయాల కోసం ఆమెను రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ మరణించింది. దీనిపై గోపాలపురం సీహెచ్సీ సూపరింటెండెంట్ చైతన్యరాజును విలేకరులు వివరణ కోరగా.. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 'వారా లక్ష్మీ అనే గర్భిణీ గోపాలపురం ప్రభుత్వాసుపత్రిలో ఈనెల 24న చేరింది. రెండవ రోజైన 25వ తేదీన ప్రసవం చేసేందుకు అన్ని సిద్ధం చేసి ఎనస్తీషియా యూ.రాణి మత్తు ఇంజెక్షన్ చేశారన్నారు. దింతో కొంతసేపటికే ఆ గర్భిణీకి కార్డియాక్ అరెస్ట్ జరిగి స్పృహ కోల్పోయిందని చెప్పారు. వెంటనే ఆ గర్భిణీకి సీపీఆర్ చెయ్యగా యదా స్థితికి వచ్చిందిని, అయితే పరిస్థితిని అనుసరించి మెరుగైన వైద్యం నిమిత్తం 108 వాహనంలో రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. అక్కడ వైద్యులు ఆమెకు ఆపరేషన్ చెయ్యగా తల్లి, శిశువు ఇద్దరు కూడా మరణించారని వైద్యులు ధ్రువీకరించారని చెప్పారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఇద్దరు వైద్యులతో కూడిన కమిటీని నియమించారని.. వారు గోపాలపురం ప్రభుత్వాసుపత్రికి వచ్చి స్థానిక వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారని తెలిపారు. నివేదికను కలెక్టర్ కు అందజేస్తారని చెప్పారు. కాగా, మృతురాలికి ఎనిమిదేళ్ల గీతా మాధురి అనే కుమార్తె ఉంది. ఆ కూతురు విగతజీవిగా మారిన ఆ తల్లిని చూసి రోధిస్తూ.. 'మా అమ్మకి ఏమైందని' కన్నీరు పెడుతూ అడుగుతున్న తీరు అందరిని కలచివేస్తోంది. దింతో వేళ్లచింతలగూడెం గ్రామంలో విషాదచ్ఛాయలు అలముకున్నాయి.

# నేటి నుండి మొహర్రం సంతాప దినాలు ప్రారంభం

**మామిడికుదురు, జూన్ 26 , ( ప్రభాతవార్త ) :**

ముస్లిం మతస్తుల ఆరాధ్యదైవం మొహమ్మద్ ప్రవక్త మనువడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ తో సహా తన కుటుంబ, పరివార సభ్యులు 72మంది ఇరాక్ లోని కర్బలా పుణ్య భూమిలో వీర మరణం పొందిన సంఘటనను పురస్కరించుకొని ప్రతీ ఏటా జరుపుకునే మొహర్రం సంతాప దినాలు గురువారం రాత్రి నెలవంక దర్శనం తో ప్రారంభమయ్యాయి. నెలవంక చూడగానే పిల్లలు కొబ్బరి దివిటీలను కాల్చికార్యక్రమాలకు అంకురార్పణచేశారు. పది రోజుల పాటు పలు కార్యక్రమాలను నిర్వహిస్తారు.ఈసందర్భంగా నగరం, మామిడికుదురు గ్రామాలలోని పంజాలకు రంగులు వేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.గ్రామంలోని ముస్లిం వీధిలో ప్రకాశవంతమైన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. మొహర్రం సంతాప దినాల్లో భాగంగా ఏడవ రోజు గుర్రాలపై పీర్లను తీసి ఊరేగిస్తారు. ఎనిమిదవ రోజున ఊయల,తొమ్మిదవ రోజున హజ్రత్ అబ్బాస్ గుమ్మటం పదవ రోజున అన్ని పంజాల నుండి పీర్లను,గుమ్మటాలను తీసి మాతం చేస్తూ ఊరేగిస్తారు.ఈ పది రోజులు జరిగే మజ్లిస్ లలో ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన మౌలానా సయ్యద్ మొహమ్మద్ అలీ జాఫరీ ఇమామ్



హుస్సేన్ పరివార సభ్యులు వీరమరణం పొందిన సంఘటనలను భక్తులకు వివరిస్తారు. పలు భక్త బృందాల ఆధ్వర్యంలో పది రోజులు భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ



**ప్రత్తిపాడు, జూన్ 26 , ( ప్రభాతవార్త ) :**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ పరిధిలో అవగాహన ర్యాలీ చేపట్టారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ అవగాహన ర్యాలీలో నాలుగు మండలాల ఎస్సైలు,యన్ సి సి,పలు కాలేజీల విద్యార్థినీ విద్యార్థుల పాల్గొన్నారు.ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు.డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు,డ్రగ్స్ ను తరిమికొడదాం యువతను కాపాడుదాం అంటూ నినాదాలు చేపట్టారు. అనంతరం వైయస్సార్ సెంటర్ నందు మనవహారం చేపట్టారు. సీఐ సూర్య అప్పారావు ప్రతిజ్ఞ చేపట్టారు.ఏ ప్రయోజనం కోసం ఏ విధంగానూ చట్టవిరుద్ధమైన హానికరమైన మాదకద్రవ్యాలను తీసుకోమని హామీ ఇస్తున్నామని ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు,ఏలేశ్వరం, అన్నవరంరౌతులపూడి ఎస్సైలు ఎస్ లక్ష్మీకాంతం,ఎన్ రామలింగేశ్వరరావు,శ్రీహరి బాబు,వెంకటేశ్వరరావు,అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు యన్ సి సి స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# నేడు ఈ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల

**అంబాజీపేట, జూన్ 26 , ( ప్రభాతవార్త ) :**

మండలంలో అంబాజీపేట, గంగలకుర్రు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాంబాబు ప్రకటనలో తెలిపారు. అంబాజీపేట,మాచవరం, వాకలగరువు,నందంపూడి, తొండవరం,పోతాయిలంక, సాకుర్రు గున్నేపల్లి, గంగలకుర్రు పరిధిలోని కె.పెదపూడి, మొసలపల్లి, పాలగుమ్మి,నడిపూడి, బండారులంక గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. 33 కేవీ విద్యుత్ లైన్లు, 11 కేవీ విద్యుత్ లైన్లు మరమత్తు పనులు చేపట్టనున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

